# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

## సార్వత్రిక మరియు దూరవిద్యా కేంద్రం, లామ్, గుంటూరు

మన దేశంలో ప్రధాన జీవనోపాధి అందిస్తున్న వ్యవసాయరంగం ప్రస్తుత తరుణంలో అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ రైతులకు మరియు సంబంధిత సంస్థలకు సవాలుగా మారింది. వీటిని ధైర్యంగా ఎదుర్కొని సమర్థవంతంగా పరిష్కరించుకోవాలంటే మారుతున్న కాలానికి మరియు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా విద్యను అందిస్తున్న విద్యాసంస్థలు మరియు విశ్వవిద్యాలయాలు తమ విద్యా ప్రణాళికలలో కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉంది. 100 శాతం అక్షరాస్యత సాధించే ఉద్దేశంతో మన భారత ప్రభుత్వం దేశ వ్యాప్తంగా దూరవిద్యను ప్రోత్సహించి ప్రతి ఒక్కరికి విద్యను అందుబాటులోకి తీసుకొనివచ్చేందుకు కృషి చేస్తుంది. వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞాన నైపుణ్యతను పెంచు కోవడం ఎంతో అవసరం. ఇందుకు ఆచార్య ఎన్.జి. రంగా విశ్వవిద్యాలయం వ్యవసాయ కళాశాలలో విద్యతో పాటుగా క్షేత్రాలలో శిక్షణలు, ప్రదర్శనలు, సందర్శనలు మరియు అనేక కార్యక్రమాలు చేపట్టి ఈ లక్ష్యాన్ని చేరుకుంటున్నది. వ్యవసాయ విద్యను వివిధ వర్గాలలో అనగా రైతులు, మహిళలు, యువకులు, మరెంతో మంది ఆసక్తిగల వారికి అందించే ఉద్దేశంతో దూరవిద్య మార్గాన్ని కూడా అనుసరించి సార్వత్రిక మరియు దూరవిద్యా కేంద్రాన్ని ప్రారంభించింది.

విద్యాలయాలలో, కళాశాలలో మరియు శిక్షణా కేంద్రాలలో వ్యవసాయ విద్యను అందుకోలేకపోతున్న ఎంతో మంది రైతులు, రైతు మహిళలు, గ్రామీణ యువత, విస్తరణ అధికారులు అలాగే వ్యవసాయములో నైపుణ్యత మరియు సామర్థ్యాన్ని పెంపొందించు కోవాలనుకుంటున్న వారందరికి నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కేంద్రము ద్వారా అందుకొనే గొప్ప అవకాశం.

- సాంకేతిక మరియు వ్యవస్థాపక నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి కల్పించడం
- కళాశాలలో వ్యవసాయ విద్యను అందుకోలేకపోతున్న ఎంతో మంది గ్రామీణ పేదలకు విద్యా అవకాశాలు కల్పించి వ్యవసాయ పరిజ్ఞానాన్ని విస్తృతంగా వ్యాపింపచేయడం
- నూతన మాధ్యమాలు ఉపయోగించి దూరవిద్య ద్వారా వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించడం
- రాష్ట్ర రైతాంగానికి వ్యవసాయ సమాచారాన్ని మరియు సాంకేతికతను పంచుకొని అభివృద్ధి చెందే అవకాశం కల్పించడం.

విశ్వ విద్యాలయ దూరవిద్య కేంద్రం ద్వారా ప్రారంభముకానున్న ఆన్లైన్ సర్టిఫికెట్ కోర్సులు

| సం. | సర్టిఫికెట్ కోర్సు | వ్యవధి | ఫీజు | తేది |
|---|---|---|---|---|
| 1 | సేంద్రియ వ్యవసాయం (1) | 8 వారాలు | 1,500/- | **జూన్ – ఆగష్టు, 2026** |
| 2 | మిద్దె తోటల పెంపకం | 8 వారాలు | 1,500/- | **జూన్ – ఆగష్టు, 2026** |
| 3 | పుట్టగొడుగుల పెంపకం | 8 వారాలు | 1,500/- | **జూలై – సెప్టెంబర్, 2026** |
| 4 | జీవన ఎరువులు | 8 వారాలు | 1,500/- | **ఆగష్టు – అక్టోబర్, 2026** |
| 5 | తేనెటీగల పెంపకం | 8 వారాలు | 1,500/- | **సెప్టెంబర్ – నవంబర్, 2026** |
| 6 | సేంద్రియ వ్యవసాయం (2) | 8 వారాలు | 1,500/- | **నవంబర్ 2026 – జనవరి, 2027** |
| 7 | చిరుధాన్యాలు | 8 వారాలు | 1,500/- | **జనవరి 2026 – మార్చి, 2027** |
| 8 | వర్మి కంపోస్టు మరియు సేంద్రియ ద్రావణాలు, కషాయలు | 8 వారాలు | 1,500/- | **జనవరి 2026 – మార్చి, 2027** |

**నియమ నిబంధనలు :**

- సర్టిఫికెట్ కోర్సులు 8 వారాల (2 నెలలు) వ్యవధిలో నిర్వహించబడును.
- తెలుగు రాయడం మరియు చదవగలిగిన వారు రూ. 1,500/- ఫీజు చెల్లించి కోర్సుకు నమోదు కాగలరు. వయసు పరిమితి లేదు.
- నమోదు చేసుకొన్న అభ్యర్థులకు ఆన్లైన్ సదుపాయం (కంప్యూటర్ / ఆండ్రాయిడ్ ఫోన్) కలిగి ఉండాలి.
- కోర్సులో భాగంగా 7 ఆన్లైన్ క్లాసులతో పాటు ఎంపిక చేసుకున్న స్టడీ సెంటర్లో అనుభవ పూర్వక మరియు ప్రయోగాత్మక కార్యక్రమాలు నిర్వహించబడును.
- నమోదు అయినవారు ప్రతి వారంలో ఒక రోజు ఆన్లైన్ క్లాసులకు హాజరు కాగలరు. ఒక్కో తరగతి సమయపరిమితి 2-3 గంటలు నిర్వహించబడును. కోర్సులో చివరి వారం ఒక పరీక్ష నిర్వహించబడును.
- ఆన్లైన్ క్లాసులకు 80% హాజరు తప్పనిసరిగా ఉండవలెను.
- పాఠ్య ప్రణాళిక పుస్తకం ఇవ్వబడును.
- నమోదు కొరకు విశ్వవిద్యాలయ వెబ్సైట్ను సందర్శించి నమోదు పత్రాన్ని డౌన్లోడ్ చేసుకొని, పత్రాన్ని పూర్తిచేసి, డి.డి. లేదా మనిఆర్డర్తో పాటు సార్వత్రిక మరియు దూరవిద్య కేంద్రం, గుంటూరుకు పంపగలరు.
- ఆన్లైన్ క్లాస్లో క్విజ్లు, ఎసైన్మెంట్లు నిర్వహించి కోర్సు పూర్తి అయిన తరువాత పరీక్ష నిర్వహించబడును. 50% మార్కులు పొందిన వారికి సర్టిఫికెట్ ఇవ్వబడును.

నమోదు :

- ఆసక్తి గలవారు వ్యవసాయ విశ్వవిద్యాలయ వెబ్ సైట్ను (www.angrau.ac.in) ను సందర్శించి నమోదు పత్రాన్ని డౌన్లోడ్ చేసుకొని, పూర్తివివరాలు నింపి ఫీజ్తో పాటు మా కేంద్రానికి పంపవలెను.
- నమోదు చేసుకోవాలనుకుంటున్న వారు రూ.1,500/- డి.డి లేదా మనిఆర్డర్ను "Open And Distance Leaming Centre ANGRAU" పేరిట గుంటూరులో చెల్లే విధంగా తీసి నమోదు పత్రంతో పాటుగా ఈ క్రింద తెలిపిన చిరునామాకు పంపగలరు.
- ఆన్ లైన్ పేమెంట్ వివరాలు : Union Bank of India

A/c No: 031410100093292
IFSC Code: UBIN0803146
Branch: Koritipadu, Guntur.


మా చిరునామా

సార్వత్రిక మరియు దూరవిద్యా కేంద్రం

(ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ సెంటర్)

డీన్ (వ్యవసాయం) కార్యాలయం, పరిపాలనా భవనము

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ,

లామ్, గుంటూరు 522 034.


మరిన్ని వివరాలకు మా విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.angrau.ac.in (లేదా )
మీ జిల్లా కృషి విజ్ఞాన కేంద్రాన్ని (లేదా) సార్వత్రిక మరియు దూరవిద్యా కేంద్రం, గుంటూరు.
ఫోన్ నెం. 9063219959 ను సంప్రదించండి..